క్లుప్తంగా

కోళ్ల వ్యర్థాల తరలింపు



సాక్షి ఎఫెక్ట్..

బాల్కొండ: 'కాలేజీ పక్కనే కోళ్ల వ్యర్థాలు' శీర్షికన సాక్షిలో శనివారం కథనం ప్రచురితం కాగా, అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కోళ్ల వ్యర్థాలను ట్రాక్టర్‌లో తలరించి స్థలాన్ని చదును చేయించారు. కోళ్ల వ్యర్థాలను కాలేజీ పక్కన పారవేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సత్తాచాటిన కేజీబీవీ విద్యార్థినులు



బాల్కొండ: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడాల్లో సత్తా చాటారు. అండర్–14 బాలికల 60 మీటర్స్, 600 మీటర్స్ అథ్లెటిక్స్‌లో మైథిలి, 300 మీటర్ల పోటీలో వర్షిణి, షార్ట్‌పుట్‌లో నిశిక ప్రథమ స్థానంలో నిలిచినట్లు కేజీబీవీ సిబ్బంది తెలిపారు. క్రీడాకారిణులను ప్రత్యేకాధికారిణి భవాని, పీఈటీ స్రవంతి అభినందించారు.

డయాబెటిక్ క్యాంప్



బోధన్‌టౌన్(బోధన్): లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయల్ బోధన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆటోనగర్ కాలనీలో శనివారం డయాబెటిక్ క్యాంప్ నిర్వహించారు. స్థానికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం అల్పాహారం అందించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ రమేశ్‌పవార్, హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా చైర్మన్ దమ్మల్ల జ్యోతీరాజ్, క్లబ్ అధ్యక్షుడు గంగాధర్ పాటిల్, కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి జ్ఞానేశ్వర్, పీఆర్వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి తీరంలో భక్తుల సందడి



రెంజల్(బోధన్): కందకుర్తి గోదావరి త్రివేణి సంగమ క్షేత్రం శనివారం భక్తులతో సందడిగా మారింది. మహాలయ అమావాస్యం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. పితృదేవతలకు పిండప్రదానం చేశారు. నది ఒడ్డున ఉన్న శివాలయంలో భజనలు చేశారు. సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

బకాయి వేతనాలు చెల్లించాలి



వర్ని (చందూర్) : దసరా పండగను దృష్టిలోపెట్టుకొని ఆశా కార్యకర్తలకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. చందూర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆశాలు పండుగరోజున ఉపవాసం ఉంటే ఆ పాపం ప్రభుత్వానికి, వైద్యారోగ్యశాఖ అధికారులకు తగులుతుందన్నారు. సమావేశంలో మోస్రా పీహెచ్‌సీ ఆశా యూనియన్ అధ్యక్షురాలు ఆసియా, కోశాధికారి శంకరమ్మ, ఆశా కార్యకర్తలు సరోజ, రాధ, లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిగా చంద్రయ్య



బోధన్: టీఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జీగా పట్టణంలోని శ్రీనివాస్ క్యాంప్ గ్రామానికి చెందిన డప్పు చంద్రయ్య నియమితులయ్యారు. టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో చంద్రయ్యను నియమించారని రాష్ట్ర ఉపాధ్యక్షుడు విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులకు చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాప్రాంగణం కిరికిరి ఎన్నాళ్లు?

- స్థలంపై కబ్జదారుల కన్ను
- కలెక్టర్ ఉత్తర్వులను పట్టించుకోని అధికారులు
- హద్దులు ఏర్పాటు చేసేందుకు కబ్జాదారుల యత్నం
- పోల్స్ స్వాధీనం చేసుకున్న జీపీ అధికారులు



కబ్జాదారులు చదును చేసిన క్రీడా ప్రాంగణ స్థలం

బాల్కొండ: మండల కేంద్రంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండపోతున్నది. సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి, క్రీడా ప్రాంగాణానికి స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ ఆ స్థలం విషయంలో కిరికిరి మాత్రం తగ్గడం లేదు. బాల్కొండ మండల కేంద్రంలో సర్వే నంబరు 1375, 1376లో గల ప్రభుత్వ భూమిని గుర్తించారు. అంతే కాకుండ ఆ స్థలంలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులకు ఓనర్ షిప్ సర్టిఫికెట్ ఇచ్చిన అప్పటి పంచాయతీ కార్యదర్శులకు కూడ డీ కేటగిరి ప్రమోషన్‌ను తగ్గిస్తూ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. అయినప్పటికీ ప్రభుత్వ భూముల కబ్జా మాత్రం ఆగడం లేదు.సర్వే నిర్వహించి క్రీడా ప్రాంగాణం కోసం కేటాయించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారో ద ఆ స్థలానికే రక్షణ లేకుండాపోయింది. స్థలంలో గ్రామానికి చెందిన వ్యక్తి హద్దురాళ్ల పాతి ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసేందుకు సిద్ధమయ్యాడు. జీపీ అధికారులు వెంటనే స్పందించి హద్దురాళ్ల ఏర్పాటు



పోల్స్‌ను తరలిస్తున్న జీపీ సిబ్బంది

చేసేందుకు తీసుకువచ్చిన పోల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎప్పటి వరకు?

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రెండు సంవత్సరాల నుంచి పల్లెల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నది. కానీ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రమైన బాల్కొండలో మాత్రం ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. దీనికి కారణం అధికార పార్టీ నాయకుల మాయజాలమేనని, దానికి అధికారులు వంతపాడుతున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలుకాకపోవడంతో స్థలానికి సబంధించిన కిరికిరి సమసిపోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములపై కన్నేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిగా గుర్తించారు

బాల్కొండ మండల కేంద్రంలోని 1375, 1376 సర్వే నంబరులోని భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎవరు కబ్జా జేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. – రజనీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, బాల్కొండ

ముదురుతున్న మొరం వివాదం



మాదాపూర్ గుట్ట

మాక్లూర్: మండల కేంద్రానికి కిలోమీటర్ల దూరంలోని సర్వే నంబర్ 934, 935లో మొరం తరలించగా ఏర్పడిన ఖాళీస్థలాన్ని పలువురు కబ్జా చేసి విక్రయిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇంటిపై మొరం వ్యాపారులందరూ ఏకమై దాడిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మండల కేంద్రానికి కిలోమీటరు దూరంలో ఉన్న ఐఎంఎల్ డిపో వెనుకభాగంలో గుట్టను తవ్వి మొరాన్ని తరలించారు. ఖాళీ అయిన స్థలాన్ని పలువురు విక్రయిస్తున్నారని, మాదాపూర్ గ్రామానికి చెందిన రాజేశ్వర్ ఇటీవల సీపీఎం నాయకుడు కొండ గంగాధర్‌తో కలిసి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అయితే మొరం మాఫియా కక్షగట్టి ఫిర్యాదు చేయించిన వ్యక్తి ఇంటిపై దాడిచేసి అతడిని కొట్టినట్టు తెలిసింది. దాడి చేసిన 15 మందిపై బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అట్రాసిటీ కేసు పెట్టినట్టు సమాచారం. ఈ విషయమై శనివారం సీపీఎం నాయకుల వెంటవెళ్లి బాధితుడు సీపీ కల్మేశ్వర్‌ను కలిసినట్లు తెలిసింది. తనతోపాటు తన భార్యపై దాడిచేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. పోలీస్‌స్టేషన్, తహసీల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మాదాపూర్ గుట్ట నుంచి 24గంటలపాటు మొరం తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. నిజామాబాద్ నుంచి మైన్స్ అధికారులు వచ్చి టిప్పర్లను పట్టుకుంటే తప్పా స్థానిక అధికారులు స్పందించడం లేదని మండిపడుతున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే నా బాట

ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి



ఖానాపూర్‌లో మహిళతో మాట్లాడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

ఆర్మూర్: నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి, సంక్షేమమే తన బాట అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మండలంలోని ఖానాపూర్‌లో శనివారం 'ప్రజా ఆశీర్వాదయాత్ర' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామస్తులు జీవన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జీవన్ రెడ్డి వివరించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మితే మోసపోతారన్నారు.

మగ్గిడిలో..

ఆర్మూర్ మండలం మగ్గిడిలో నిర్వహించిన కార్యక్రమంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశమే ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చూడటం కోసం బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. పిప్రి నుంచి మగ్గిడి వరకు గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మభ్యపెట్టి గెలిచేందుకు బీఆర్‌ఎస్ కుట్ర



మహిళతో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ఆర్మూర్: బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందే కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి వినయ్‌రెడ్డి విమర్శించారు. ఆర్మూర్ పట్టణంలోని 27, 33, 35 వార్డుల పరిధిలోని రాజారాంనగర్‌కాలనీలో శనివారం ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోలా వెంకటేశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, నాయకులు మీర్ మాజిద్, విట్టం జీవన్, మహమూద్ అలీ, రేగుళ్ల సత్యనారాయణ, అజ్జు, పోశెట్టి, జిమ్మి రవి, ఫయీం తదితరులున్నారు.



పట్టణంలో ప్రచారం చేస్తున్న నాయకులు

బోధన్ పట్టణంలో..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంలోని 10, 14, 20, 23 వార్డు పరిధిలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ఆరుగ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్‌చారి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నవీన్, మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులు ఖలీం, ఎస్టీసెల్ పట్టణ అధ్యక్షుడు సాయికృష్ణ, నాయకులు ధాము, వహీద్, ఆదినారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, ఇనాయత్, హర్షద్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంలోని తట్టికోట్‌కాలనీకి చెందిన సిద్ధ అరుణ్ శనివారం గుండె పోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాస్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి సుధాకర్‌చారి, పట్టణ అధ్యక్షుడు బాల రాజు, బీసీ మోర్చ అధ్యక్షుడు గుంత గంగాధర్, కార్యకర్తలు శ్రీకాంత్, రాజు తదితరులున్నారు.

నేడు బీజేపీ సమావేశం

బోధన్: బీజేపీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం ఉదయం 9.30 గంటలకు పట్టణ శివారులో రవిగార్డెన్‌లో నిర్వహించనున్నారు. బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జీలు, పదాధికారులు, నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరుకానున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించనున్న సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ధర్మపురి అరవింద్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి హాజరవుతారని కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్ రెడ్డి శనివారం తెలిపారు. కార్యకర్తలు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

చెడుపై ధర్మానిదే విజయం



నీలాలో కులసంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

రెంజల్(బోధన్): చెడుపై ఎన్నటికైనా ధర్మమే విజయం సాధిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. దేవీనవరాత్రుల తర్వాత జరుగనున్న ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి అధికారం చేపడుతుందన్నారు. మండలంలోని నీలా, కందకుర్తి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి స్థానిక విలేకరలతో మాట్లాడారు. ధర్మం కోసం బీజేపీ పాటుపడుతుందన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువత ప్రభుత్వ అసమర్థత కారణంగా విసుగు చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎం విశ్వకర్మయోజన పథకానికి అర్హులైన 18 కులాల యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయనవెంట పార్టీ మండల అధ్యక్షుడు గోపీకృష్ణ, బీజేపీ నాయకులు యోగేష్, సంతోష్, శ్రీనివాస్, సాయినాథ్, రమేశ్, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

18న బోధన్‌లో బతుకమ్మ సంబురాలు

- హాజరుకానున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు

బోధన్‌టౌన్(బోధన్): భారత జాగృతి ఆధ్వర్యంలో బోధన్‌లో ఈ నెల 18న బతుకమ్మ సంబురాలను నిర్వహించనున్నామని, విజయవంతం చేయాలని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు అవంతిరావు కోరారు. భారతజాగృతి, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతిరావు మాట్లాడుతూ.. బతుకమ్మ విశిష్టతను ఖండాంతరాలకు చాటిన ఘనత భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితది అని అన్నారు. 18వ తేదీన బోధన్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 10వేల మంది ఆడపడుచులతో బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తామని, ఎమ్మెల్సీ కవిత హాజరవుతారని తెలిపారు. మహిళా బిల్లు ఆమోదం పొందిన తరువాత కవిత మొదటిసారి బోధన్‌కు వస్తున్నారని, ఆమెతోపాటు ఎమ్మెల్యే షకీల్‌కు శక్కర్‌నగర్ చౌరస్తాలో ఘనస్వాగతం పలుకుతామన్నారు. బతుకమ్మ సంబురాల్లో మహిళా ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్ కోరారు. సమావేశంలో భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ గట్టు హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి భరద్వాజ్, నియోజక వర్గ ఇన్‌చార్జి న్యావనంది శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు ఇబ్రహీం, కౌన్సిలర్లు ధూప్‌సింగ్, నాయకులు సత్యం, తౌకల గంగారెడ్డి, అశ్వక్, గంగాధర్‌గౌడ్, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



నిజామాబాద్‌నాగారం: ఈ నెల 21న నిర్వహించనున్న భవానీ ర్యాలీకి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్సీ కవితకు ఇందూరు భవాని ర్యాలీ సమితి వ్యవస్థాపకుడు పబ్బ సాయిప్రసాద్ శనివారం ఆహ్వానపత్రికను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నిజామాబాద్ నగరంలోని భవానీమాలధారణ స్వాములను ఒక్కటి చేయడంలో భాగంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 21న సాయంత్రం 6 గంటలకు నగరంలోని పోచమ్మ మందిరం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో విద్యార్థినులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని సాయి శ్రీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చారు. పాటలుపాడుతూ దాండియా ఆడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మల్లికార్జున్, అధ్యాపకులు అజయ్, వినోద్, అరవింద్, మహేశ్, దినేశ్, లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు దుస్తులు పంపిణీ



రెంజల్(బోధన్): రెంజల్ గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ శనివారం రెండు జతల చొప్పున దుస్తులను పంపిణీ చేశారు. దసరా సందర్భంగా ప్రతి సంవత్సరం కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జీపీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు



పార్టీలో చేరిన యువకులతో ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి

భీమ్‌గల్: మండలంలోని గోన్‌గొప్పులకు చెందిన పలువురు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు ఆకర్షితులై అన్ని వర్గా వారు బీజేపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో గోన్‌గొప్పుల యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో శివసేన



అభిజిత్‌ను సన్మానిస్తున్న నాయకులు

బోధన్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించామని, తమ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింకారు శివాజీ, పసుపులేటి గోపీకిషన్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర రాజధాని ముంబైలోని శివసేన కేంద్ర కార్యాలయంలో కేంద్రకార్యదర్శి అభిజిత్ అడ్సుల్‌ను కలిసినట్టు వారు శనివారం తెలిపారు. ఎన్నికల బరిలో నిలువనున్న వారిపేర్లతో రూపొందించిన జాబితాపై చర్చించామన్నారు. త్వరలోనే తెలంగాణలో మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేస్తామని అభిజిత్ తెలిపారన్నారు.

బెల్టుషాపులపై దాడి

బోధన్: బోధన్ మండలంలోని పెంటకుర్దు క్యాంపు, సాలురా మండలంలోని కుమ్మన్‌పల్లిలోని బెల్ట్ షాపులపై శనివారం రాత్రి బోధన్ రూరల్ పోలీసులు దాడులు చేశారు. కుమ్మన్‌పల్లిలో రాజుఅనే వ్యక్తి నుంచి రూ.7,650 విలువైన, పెంటకుర్దు క్యాంపులో దత్తాద్రి అనే వ్యక్తి వద్ద నుంచి రూ.7030 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదుచేశామని పోలీసులు తెలిపారు.

పరీక్షలవాయిదాతో అభ్యర్థుల్లో నిరాశ

ఖలీల్‌వాడి: ఉపాధ్యాయ నియామక పరీక్ష డీఎస్సీ, గ్రూప్–2 పరీక్షల వాయిదాతో అభ్యర్థులు నిరాశ చెందుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యా టర్థులు పరీక్షల వాయిదాకారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సినిమాలు | **తెలుగు/హిందీ/ఇంగ్లీష్**



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	రాక్షసకావ్యం (తెలుగు) - 1.45 సగిలేటి కథ (తెలుగు) - 4.40 గాడ్ (తెలుగు) -7.15 తంతిరాం (తెలుగు) - 10.10
స్క్రీన్-2 –	మ్యాడ్ (తెలుగు) - 1.10, 4.00, 6.50, 9.40
స్క్రీన్-3 –	జవాన్ (తెలుగు) - 11.15, 2.40, 6.05, 9.30
స్క్రీన్-4 –	మధురపూడి గ్రామం (తెలుగు) - 1.00 చిన్న (తెలుగు) - 3.20, 9.50 స్కంద (తెలుగు) - 6.20


రోడ్డుపై పార్కింగ్ కోసం స్ప్రింగ్‌కొలాన్

ఖలీల్‌వాడి: ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పోలీసులు ఏర్పాటు చేసే స్ప్రింగ్ కొలాన్లను ప్రైవేట్ వ్యక్తులు ఏకంగా రోడ్డుపై ఏర్పాటు చేసి వాహనాలు పార్కింగ్ చేయిస్తున్నారు. నగరంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్ ఎదుట రోడ్డుపై కారు పార్కింగ్ చేసిన తరువాత వాహనాలు అటువైపు రాకుండా సెక్యూరిటీగార్డు స్ప్రింగ్‌కొలాన్‌ను ఏర్పాటు చేస్తుండగా 'సాక్షి' క్లిక్‌మనిపించింది.



రోడ్డుపై స్ప్రింగ్‌కొలాన్‌ను ఏర్పాటుచేస్తున్న సెక్యూరిటీగార్డు

వరి కోతలు ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. రైతులు కల్లాల వద్ద ధాన్యం ఆరబెడుతున్నారు. అన్ని గ్రామాల్లో కలిసి సుమారు 8వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగుచేశారు. మరో వారం రోజుల్లో కోతలు ఊపందుకోనున్నాయి. అదేసమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం సొసైటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇప్పటికే హమాలీలను రప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. గన్నీ బ్యాగులు, ధాన్యం రవాణా, ఇతరత్ర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కాగా కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. మరోపక్క సన్నరకం క్వింటాల్ ధాన్యానికి రూ.2,200, దొడ్డురకానికి రూ.1,850 చెల్లించి దళారులు కొనుగోలు చేస్తున్నారు.

గోవా సీఎంను కలిసిన 'చిత్రపురి' సభ్యులు



గోవా సీఎం ప్రమోద్‌సావంత్‌తో సంస్థ సభ్యులు

నిజామాబాద్ సిటీ: చిత్రపురి సంస్థ సీఈఓ కార్తీక్ సుంకరి, సంస్థ సభ్యులు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ కోసం నిజామాబాద్‌లో డిసెంబర్ రెండోవారంలో మూడురోజులపాటు నిర్వహించనున్న 'కొలబిరేటింగ్ ఫర్ బిగ్ బెట్స్' కార్యక్రమంలో పాల్గొనాలని సావంత్‌ను కోరారు. 103 దేశాల డెలిగేట్స్ ఒకే స్టేజీ మీదికి రానున్నారని వారు తెలిపారు. 103 దేశాలు, 8రాష్ట్రాల నుంచి 47భాషలకు చెందిన 300 ఇంటర్నేషనల్ డెలిగేట్స్, వంద దేశాలకు చెందిన సెలబ్రిటీలు, రాజకీయ, సినీరంగ ప్రముఖులతోపాటు ఐదు రాష్ట్రాల సీఎంలు హాజరవుతారని కార్తీక్ సుంకరి తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899